TGTEL/25/A0827

# ప్రజా దివాన్

తెలుగు దినపత్రిక

prajadivvs57@gmail.com

విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా.. ? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా ... ? అయితే రండి ... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9440060406

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టల్‌లు కావలెను...

సంపుటి : 3 సంచిక : 163 | ఆదివారం 07-06-2026 | ఎడిటర్: ఎస్ ఎన్ డి మౌనిక రవికుమార్ | పేజీలు : 8 వెల 3 /-







## హైడ్రా, ఈగల్ ఫోర్స్‌లను దేశమంతా ఆసక్తిగా చూస్తోంది: సీఎం రేవంత్‌రెడ్డి

**జలవనరుల కబ్జాను అడ్డుకునేందుకే హైడ్రాను ఏర్పాటు చేసినట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. నేడు ఎవరైనా చెరువులు, కుంటల వంటివాటి జోలికి వెళ్లాలంటే భయపడుతున్నారని చెప్పారు. బెంగళూరులో ఓ సదస్సులో పాల్గొన్న సీఎం.. హైడ్రా, ఈగల్ ఫోర్స్‌పై మాట్లాడారు.**



“ధనికులు విలాస భవనాలు, ఫామ్ హౌస్‌ల కోసం చెరువులను ఆక్రమిస్తున్నారు. అంతేకాకుండా తమ భవనాల వ్యర్థాలను చెరువుల్లో కలుపుతున్నారు. ఈ కబ్జాలను అరికట్టేందుకే సీనియర్ ఐపీఎస్ నేతృత్వంలో 3 వేలమందితో హైడ్రా ఏర్పాటు చేశాం. ఇవాళ ఎవరు ఆక్రమణలకు పాల్పడినా.. ఆ కట్టడాలను నేలమట్టం చేస్తున్నాం. డ్రగ్స్ నివారణకు ఏర్పాటు చేసిన ఈగల్ ఫోర్స్ దేశంలోనే ఉత్తమమైనది. హైడ్రా, ఈగల్ ఫోర్స్‌లను దేశమంతా ఆసక్తిగా చూస్తోంది. ఉపాధి విషయంలో.. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా యువత ప్రత్యామ్నాయాలపై దృష్టి సారించాలి. ఆయా రంగాల్లో స్కిల్స్ పెంచుకుంటే అవకాశాలను అందిపుచ్చుకోవచ్చు. ఏఐ కారణంగా వైట్ కాలర్ జాబ్‌లు పోతున్నాయని అందరూ ఆందోళన చెందుతున్నారు. వైట్ కాలర్ జాబ్‌లకు ప్రత్యామ్నాయం బ్లూ కాలర్ జాబ్స్. యువతరం వాటిపై దృష్టి సారించాలి. అందుకు అవసరమైన స్కిల్స్ పెంచుకోవాలి” అని సీఎం తెలిపారు.



# చెత్తను నాలుగు రకాలుగా వేరు చేయాలి

- పారిశుధ్య వాహనాలకు అప్పగించాలి
- ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెంచాలి
- జల వనరులు సంరక్షించాలి
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా తంగళ్లపల్లి మండలం రామన్నపల్లిలో ప్రత్యేక గ్రామ సభ నిర్వహణ

తంగళ్లపల్లి , జూన్ - 06 ప్రజా దివాస్

ప్రతి ఇంటిలో చెత్తను నాలుగు రకాలుగా వేరు చేయాలని, పారిశుధ్య వాహనాలకు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా తంగళ్లపల్లి మండలం రామన్నపల్లి గ్రామంలోని ప్రగతి ప్రాంగణంలో శనివారం నిర్వహించిన ప్రత్యేక గ్రామసభకు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వర్షాకాల సన్నద్ధత, పంటల మార్పిడి, వ్యవసాయ, బడి బాట, ఘన వ్యర్థాల నిర్వహణ, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, పారిశుద్ధ్యం, వన మహోత్సవం, జల సంరక్షణ, మహిళల రక్షణ, షి టీమ్, భరోసా కేంద్రం తదితర అంశాలపై గ్రామ ప్రజలతో సుదీర్ఘంగా చర్చించి అవగాహన కల్పించారు.గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి నాలుగు చెత్త బుట్టలు పంపిణీ చేయాలని, బట్ట సంచులు ఇవ్వాలని, గ్రామంలో స్టీల్ బ్యాంక్ ఏర్పాటు చేసి.. స్టీల్ ప్లేట్స్, గ్లాసులు, జగ్గులు ఇవ్వాలని ప్రతి వేడుకలకు ఇవ్వాలని ప్రతిపాదనలు చేశారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ .. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కింద 10 థీమ్ లతో 10 శాఖల ఆద్వర్యంలో వివిధ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని వెల్లడించారు. వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రభుత్వ పథకాలు, సంక్షేమ అభివృద్ధి పనులు ప్రజల్లోకి తీసుకువెళ్లడం, సంపూర్ణ అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. వర్షాకాలానికి ముందే గ్రామాల్లోని డ్రైనేజీలు శు భ్రం చేయించాలని తెలిపారు. డ్రైనేజీల్లో ప్లాస్టిక్, బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేయవద్దని కోరారు. ఘన వ్యర్థాల నిర్వహణ -2026 పై ప్రజలు కచ్చితంగా అవగాహన కలిగి ఉండాలని, చెత్తను నాలుగు రకాలుగా వేరు చేయాలని సూచించారు. తడి, పొడి, సానిటరీ, ప్రత్యేక చెత్త గా వేరు చేసి గ్రామ పంచాయతీ వాహనానికి అందించాలని సూచించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్వహణపై అవగాహన పొందాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో గ్రామస్థులను సెగ్రిగేషన్ షెడ్లకు తీసుకు వెళ్లాలని సూచించారు. నీటి ట్యాంకులను నెలకు మూడు సార్లు బ్లీచింగ్ తో సిబ్బంది శుభ్రం చేయాలని ఆదేశించారు. ఎల్ నినో ప్రభావం దృష్ట్యా పంటలు సాగు చేసేముందు వ్యవసాయ అధికారులను సంప్రదించి, ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తే ఇబ్బందులు ఉండవని వివరించారు. ఆయిల్ పామ్, సన్న వడ్లు, కూరగాయలు, పప్పు ధాన్యాలు తదితర లాభదాయక పంటలను సాగు చేయడానికి రైతులు ముందుకు రావాలని సూచించారు. ఆయిల్ పామ్ కు సంబంధించి సిద్దిపేట జిల్లా నర్మెట లో పరిశ్రమ ఉందని, పండించిన దిగుబడిని పరిశ్రమకు తీసుకువెళ్ళడానికి దూర భారం కూడా లేదని గుర్తు చేశారు. పంట మార్పిడి చేయకపోతే నేల సారం తగ్గుతుందనే విషయాన్ని రైతులు గమనించాలని పేర్కొన్నారు.ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా ఇంటింటికీ వచ్చి వివరాలు సేకరించే బీఎల్ఓలకు ప్రజలు సహకరించాలని సూచించారు. కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఈ నెల 25 వ తేదీ



నుంచి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యమన్నారు. గుర్తింపు కార్డులు చూపించి మ్యాపింగ్ ప్రక్రియకు సహకరించాలని కోరారు.బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థుల నమోదు శాతం పెంచాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు పంపించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో ప్రభుత్వం అనేక మౌలిక సదుపాయాలు కల్పిస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జల వనరులు సంరక్షించాలని, ఇంకుడు గుంతలు శుభ్రం చేసి సిద్ధంగా ఉంచాలని, చెరువులు, గ్రామంలోని ఇంకుడు గుంతలు, పామ్ పాండ్ లు సిద్ధంగా ఉంచాలని పిలుపు నిచ్చారు. దీంతో భూగర్భ జలాలు వృద్ధి చెందుతాయని తెలిపారు. ఈ నెల 1వ తేదీన జిల్లా వ్యాప్తంగా 2720 ఇందిరమ్మ ఇండ్లకు గృహ ప్రవేశాలు చేశామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేయడంలో రాష్ట్రంలో జిల్లా రెండో స్థానంలో ఉందని వెల్లడించారు. కార్యక్రమంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి షరీఫుద్దిన్, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, ఉద్యానవన శాఖ అధికారి శరత్, డిప్యూటీ తహసీల్దార్ మురళీకృష్ణ, సర్పంచ్ జ్యోతి, మిషన్ భగీరథ, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విషాదం.. ఎడారిలో చుక్క తాగు నీరు లేక 49 మంది మృతి

ప్రజాదివాస్/జూన్ 06



సహారా ఎడారి మృత్యుకుహరంగా మారింది. పండుగ సంబరాలు ముగించుకుని సంతోషంగా ఇళ్లకు తిరిగి వస్తున్న కుటుంబాల్లో ఎడారి ఒక్కసారిగా తీరని విషాదాన్ని నింపింది. నైజర్ (చీఱస్త్రవతీ) దేశం పరిధిలోని సహారా ఎడారి మారుమూల ప్రాంతంలో ప్రయాణిస్తున్న ఒక లారీ అర్ధాంతరంగా బ్రేక్‌డౌన్ అవ్వడంతో.. తీవ్రమైన ఎండలు, దానికి తోడు తాగడానికి బొట్టు నీరు కూడా దొరకని భయానక పరిస్థితుల మధ్య చిక్కుకుని ఏకంగా 49 మంది వలసదారులు, ప్రయాణికులు దాహంతో అల్లాడి ప్రాణాలు కోల్పోయారు. జూన్ 4న ఉత్తర నైజర్‌లోని సరిహద్దు పట్టణమైన అస్సామాకా(ూంయిఝఎఝ)కు దాదాపు 80 కిలోమీటర్ల దూరంలో ఉన్న నిర్జన ఎడారి ప్రాంతంలో ఈ దారుణం చోటుచేసుకుంది.ఈ హృదయవిదారక ఘటనకు సంబంధించిన వివరాల ప్రకారం.. మాలీ (మీఝశ్రీఱ) దేశంలో జరిగిన పవిత్ర ముస్లిం పండుగ ఈద్(జుఱఎ) వేడుకలకు హాజరై, తిరిగి వస్తున్న ప్రయాణికులతో నిండిన ఒక లారీ అస్సామాకా వైపు వస్తుండగా ఎడారి మధ్యలో బ్రేక్ డౌన్ తో నిలిచిపోయింది. చుట్టూ మైళ్ల దూరం వరకు ఇసుక తిన్నెలు తప్ప మనుషుల ఆనవాళ్లు లేని ఆ తీవ్రమైన ఉష్ణోగ్రతల్లో, వారి వద్ద ఉన్న తాగునీటి నిల్వలు పూర్తిగా అయిపోయాయి. చుట్టుపక్కల కిలోమీటర్ల దూరం వరకు ఎలాంటి నివాసాలు, నీటి సదుపాయాలు లేక అగ్నిగుండంలా మారిన ఎడారి వేడిని తట్టుకోలేక ఒకరి తర్వాత ఒకరు దాహార్తితో అక్కడికక్కడే కుప్పకూలిపోయారు. ఈ ప్రమాదం నుండి కేవలం ఇద్దరు వ్యక్తులు మాత్రమే ప్రాణాలతో బయటపడగలిగారు.వారు తమ ప్రాణాలను పణంగా పెట్టి, ఎండ తీవ్రతను తట్టుకుంటూ దాదాపు 50 కిలోమీటర్ల దూరం కాలినడకన ప్రయాణించి ఎట్టకేలకు ఒక సురక్షిత ప్రాంతానికి చేరుకుని అధికారులకు సమాచారం అందించారు. సజీవంగా బయటపడిన వారి ద్వారా సమాచారం అందుకున్న నైజర్ రెస్క్యూ టీమ్స్, భద్రతా దళాలు అత్యవసరంగా ఘటనా స్థలానికి చేరుకున్నాయి. అయితే అప్పటికే లారీ పరిసరాల్లో 49 మంది ప్రాణాలు విడిచి పడి ఉండటాన్ని చూసి అధికారులు సైతం దిగ్భ్రాంతికి గురయ్యారు. ఎడారిలో మృతదేహాలు మరింతగా పాడైపోయే అవకాశం ఉండటంతో, నిబంధనల ప్రకారం అధికారుల సమక్షంలోనే వారందరినీ ఒకేచోట ఖననం చేశారు.

# వేధింపులను మౌనంగా భరించకండి.. ఎదురించండి.

- ఒక్క ఫోన్ కాల్ చేస్తే...మీకు రక్షణ కవచంలా నిలబడటానికి 'షీ టీమ్' ఎల్లప్పుడూ సిద్ధం.
- జిల్లాలో గడిచిన 5 నెలల కాలంలో ఆకతాయిలపై 14 ఖీ×='ం,16 పెట్టి కేసులు నమోదు.
- హాట్‌స్పాట్స్ ల వద్ద షీ టీమ్ మఫ్టీలో నిఘా .. మహిళల భద్రతకు భరోసా.
- జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.

రాజన్న సిరిసిల్ల జిల్లా జూన్ 6 ప్రజా దివాస్

మహిళలు,బాలికలు,విద్యార్థినిలు ఎలాంటి వేధింపులు ఎదురైనప్పుడు మౌనంగా భరించకుండా నిర్భయంగా ఫిర్యాదు చేస్తే ఆకతాయిలపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు.గడిచిన 05 నెలలో షీ టీమ్ కు వచ్చిన ఫిర్యాదులలో 14 ఖీ×=లు,16 పెట్టి కేసులు నమోదు చేసి మహిళలను, విద్యార్థినులను వేధిస్తున్న వారిని గుర్తించి వారియెక్క తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది.ఈసందర్భంగా ఎస్పీ గారు



మాట్లాడుతూ...జిల్లాలో మహిళల,విద్యార్థినిల రక్షణకై పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోందని,మహిళలు, విద్యార్థినిలు, బాలికలు వేధింపులకు గురైనప్పుడు వెంటనే ఒక ఫోన్ కాల్ చేస్తే మీకు రక్షణ కవచంలా జిల్లా షీ టీమ్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాదని తెలిపారు.ముఖ్యంగా మహిళలు, విద్యార్థినిలు అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని,వ్యక్తిగత సమాచారాన్ని వారితో పంచుకోవద్దని,సామాజిక మాద్యమాల్లో పరిచమయమ్యే వ్యక్తులతో మరింత అప్రమత్తం వుండాలని సూచించారు.జిల్లాలో షీ టీమ్ బృందం విద్యాసంస్థల్లో, మహిళలు పని చేసే దేశాల్లో,రద్దీగాల ప్రాంతాల్లో విద్యార్థులకు, మహిళలకు,ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/




సోషల్ మీడియా మోసాలు/ మహిళ చట్టలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.జిల్లాలో గుర్తించిన హట్స్పాట్స్ వద్ద షీ టీమ్ బృందం నిత్యం మఫ్టీ డ్రెస్ లలో నిఘా ఉంచి మహిళలను,విద్యార్థిని లను వేధించే ఆకతాయిలను అదుపులోకి తీసుకొని వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నారు.విద్యాసంస్థలల్లో,రోడ్డుపై వెళ్లేటప్పుడు,పని చేసే ప్రదేశాల్లో అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనేజిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425 పిర్యాదు చేసినచో వారి మీద చట్టపరమైన చర్యాలు తీసుకోవడం జరుగుతుంది అని ఎస్పీ గారు తెలిపారు.

# బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తప్పవు.

- శుక్రవారం జిల్లా వ్యాప్తంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యపానంపై ప్రత్యేక డ్రైవ్.
- జిల్లాలో నేరాల నియంత్రణే లక్ష్యంగా తరచు ప్రత్యేక డ్రైవ్ లు.
- జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.

రాజన్న సిరిసిల్ల జిల్లా జూన్ 6 ప్రజా దివాస్

జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ,నేరాల నియంత్రణ లక్ష్యంగా శుక్రవారం రోజు జిల్లా వ్యాప్తంగా పోలీసులు బహిరంగ ప్రదేశాల్లో మద్యపానంపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న




84 మంది మందు బాబులను గుర్తించి చట్టపరమైన చర్యలు చేపట్టారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం వల్ల శాంతిభద్రతలకు విఘాతం కలగడంతో పాటు ఇతర నేరాలకు అవకాశం ఏర్పడే ప్రమాదం ఉందని,ఇటువంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ఎస్పీ మహేష్ బి. గితే గారు హెచ్చరించారు.జిల్లాలో శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు ఇటువంటి ప్రత్యేక డ్రైవ్‌లు నిరంతరం కొనసాగుతాయని వెల్లడించారు.జిల్లా వ్యాప్తంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే ప్రాంతాలపై నిరంతరం నిఘా ఉంచుతున్నామని, ముఖ్యంగా రాత్రి సమయాల్లో లైటింగ్ తక్కువగా ఉండే ప్రాంతాలను గుర్తించి అక్కడ మరింత సమర్థవంతంగా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు.

# నిబంధనలకు విరుద్ధంగా రెండు పేర్లతో నడిపిస్తున్న విశ్వ భారతి పాఠశాలను సీజ్ చేయాలి..

- యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి..
- ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో డీఈఓకి వినతిపత్రం అందజేత..




వేములవాడ/ప్రజాదివాస్ జూన్ 06

ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీల ఆధ్వర్యంలో జిల్లా విద్యాధికారికి వేములవాడ పట్టణంలోని విశ్వభారతి పాఠశాల నిబంధనలకు విరుద్ధంగా రెండు పేర్లతో నడిపిస్తున్నారని వినతిపత్రం అందజేయడం జరిగింది..ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గాంతుల మహేష్ మాట్లాడుతూ

విశ్వభారతి పాఠశాల యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రెండు పేర్లతో నడిపిస్తున్నారని విశ్వ భారతి గా ఉన్న పాఠశాలను విశ్వభారత్ అని ఫ్లెక్సీ మరియు కరపత్రాలు ముద్రించారని తెలిపారు గతంలోనే పాఠశాల నిబంధనలకు విరుద్ధంగా ఉందని విద్యాశాఖ అధికారులకు తెలియజేసిన పట్టించుకోలేదని అన్నారు వెంటనే విద్యాశాఖ అధికారులు పాఠశాలకు వెళ్లి సందర్శించి పాఠశాల సంబంధిత పత్రాలు తనిఖీ చేయాలని , లేనియెడల విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పాఠశాల ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు రెండు పేర్లు పెడుతూ విద్యార్థులను, తల్లిదండ్రులను ,విద్యాశాఖ అధికారులను మోసం చేస్తున్న యాజమాన్యంపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అన్నారు..

ప్రజా దివాస్ TGTEL/25/A0827 తెలుగు దినపత్రిక
ఆదివారం 07-06-2026

# నా భర్త ప్రాణాలు కాపాడండి

- వార్తకు స్పందన
- షుగర్ వ్యాధితో కాలు తీసివేత
- ఆర్థిక సహాయం కొరకు భార్య లక్ష్మి ఎదురుచూపు
- ప్రజా దివాస్ వార్తకు స్పందించిన చిట్నేని మాధవి వెంకటేశ్వరరావు
- బాధిత కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయం





ముస్తాబాద్/ జూన్
ప్రజా దివాస్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన జక్కుల చంద్రం తండ్రి నాంపల్లి అను అతనికి షుగర్ వ్యాధి రావడంతో గత గత కొన్ని సంవత్సరాల నుండి జీవనోపాధి కరువై మండల కేంద్రంలో దాదాపు 10 సంవత్సరాల నుండి స్కూల్ బస్సు నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకునేవారు గత ఆరు మాసాల నుండి షుగర్ వ్యాధి అధికం కావడంతో మెరుగైన వైద్యం కోసం దాదాపు నాలుగు లక్షల వరకు అప్పులు చేసి ఖర్చుపెట్టిన చివరికి నా భర్త యొక్క ఎడమ కాలు తీసివేయడం జరిగింది మాది చాలా బీద కుటుంబం ఇప్పుడు కుటుంబాన్ని పోషించే ఇంటి పెద్ద మంచాన పడడంతో కుటుంబం దిక్కు తోసని స్థితిలో బిక్కు బిక్కు మంటూ కాలాన్ని నెట్టికస్తున్న వైనం మెరుగైన వైద్యం కోసం చేతిలో చిల్లిగవ్వ లేక దాతలు సహాయం కొరకు జక్కుల చంద్రం భార్య లక్ష్మి ఎదురుచూపులు మానవతా దృక్పథంతో ఇట్టి విషయాన్ని వెంకటేశ్వరరావు, విద్యాసాగర్ రావు, దృష్టికి కొల్లూరి శంకరయ్య తీసుకెళ్లగా మానవత దృక్పథంతో వెంటనే ప్రజా దివాస్ వార్తకు స్పందించిన గూడెం గ్రామానికి చెందిన చిట్నేని మాధవి వెంకటేశ్వరరావు దంపతులు బాధిత కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందించిన వెంకటేశ్వరరావు దంపతులు ఈ కార్యక్రమంలో సహకరించిన దాతలు విద్యాసాగర్ రావు చిట్నేని శ్రీనివాసరావు కొల్లూరు శంకర్ సుంచు మల్లన్న మాల సంఘం అధ్యక్షులు దేవరాజ్ వార్డు సభ్యులు గోదయ్య నల్ల సంతోష్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా కుల పెద్దలు వెంకటేశ్వరరావు దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఇంకా ఎవరైనా దాతలు ఎవరికి తోచిన విధంగా ఆర్థిక సహాయాన్ని అందించి కుటుంబానికి అండగా నిలవాలని కుల పెద్దలు కోరారు ఆర్థిక సహాయాన్ని అందించాల్సిన ఫోన్ పే ఌ గూగుల్ పే నంబర్, 7674055877 జక్కుల సంజీవ్ ఆదరించండి ఆర్థిక సహాయం అందించండి

# ఖైరతాబాద్‌లో విషాదం...

- లిఫ్ట్ ప్రమాదంలో మహిళ మృతి, బాలుడికి గాయాలు..




హైదరాబాద్/ ప్రజాదివాస్ జూన్ 06

హైదరాబాద్: ఖైరతాబాద్‌లోని ఆనంద్ నగర్ కాలనీలో జరిగిన ఘోర ప్రమాదంలో ఒక మహిళ మృతి చెందారు. అంబర్‌పేట్ అగ్నిమాపక మరియు రెస్క్యూ బృందం తెలిపిన వివరాల ప్రకారం, ఆనంద్ నగర్ కాలనీలోని భావనా అపార్ట్‌మెంట్స్ (హెచ్.నెం. 6-3-627/ఎ)లో ఈ ఘటన చోటుచేసుకుంది. రాధ (58) అనే మహిళ తన 13 నెలల మనవడు జియోల్‌తో కలిసి 5వ అంతస్తు నుంచి లిఫ్ట్‌లో వెళ్లేందుకు ప్రయత్నించారు. అయితే, లిఫ్ట్ ఇంకా ఆ అంతస్తుకు చేరుకోకముందే ఆమె తలుపు తెరిచారు. సాంకేతిక లోపం కారణంగా లిఫ్ట్ తలుపు అకస్మాత్తుగా తెరుచుకోవడంతో, ప్రమాదవశాత్తు ఆమె 1వ అంతస్తులోకి పడిపోయారు. ఈ ఘటనలో తీవ్ర గాయాలపాలైన రాధ అక్కడికక్కడే మరణించారు. ఆమె చేతిలో ఉన్న మనవడు జియోల్‌కు గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన బాలుడిని చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఇంటి వద్దే చెత్తను వేరు చేయండి పర్యావరణాన్ని కాపాడండి :సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి

- చెత్త సేకరణ విధానంపై గ్రామ సభలో అవగాహన
- ఇంటి వద్దే చెత్త వేరు చేయాలని సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి పిలుపు




ప్రజాదివాస్

ములకలపల్లి మండలం మూకమామిడి గ్రామపంచాయతీ లో సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి అధ్యక్షతన ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు 2026 లో భాగంగా నాలుగు రకాల వ్యర్థాల విధానంపై గ్రామ సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ గ్రామ సభను ఉద్దేశించి సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి మాట్లాడుతూ.ప్రతి ఇంట్లో చెత్తను తప్పనిసరిగా నాలుగు రకాలుగా వేరు చేసి వేయాలని తెలిపారు.ఇది పరిశుభ్రతతో పాటు పర్యావరణ పరిరక్షణకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. నాలుగు రకాల చెత్త పై వివరిస్తూ తడి చెత్త అంటే వంటింటి చెత్త,కూరగాయల తొక్కలు,ఆహార అవశేషాలు,పూలు,టీ-కాఫీ పొడిని ఇందులో వేయాలి అని ఈ చెత్తను కంపోస్ట్,బయోగ్యాస్ తయారీకి వాడతారు అని.పొడి చెత్త అంటే ప్లాస్టిక్,కాగితం,గాజు,లోహ పదార్థాలు,గట్టి ప్లాస్టిక్ వస్తువులను ఇందులో ఈ చెత్తలో వస్తాయని,వీటిని రీసైక్లింగ్ కోసం పంపుతారు అని శానిటరీ చెత్త అంటే డైపర్లు,సానిటరీ నాప్కిన్స్,మెడికల్ వాడిన వస్తువులను పేపర్లో కట్టి ఇందులో వేయాలి అని సూచించారు.వీటిని ప్రత్యేకంగా సేకరించి సురక్షితంగా నాశనం చేస్తారు.హానికర చెత్త అంటే బల్బులు,బ్యాటరీలు,మందులు,ఈ-వేస్ట్,పెయింట్లు వంటి హానికర పదార్థాలను ఈ చెత్తలో వస్తాయి అని వివరించారు.వీటిని ప్రత్యేక విధానంతో పారవేస్తారు అని చెత్తను కలిపి వేస్తే సిబ్బంది కి ఇబ్బందికరంగా ఉంటుందని ఇంటి వద్దే చెత్తను వేరు చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత.చెత్త వేరు చేస్తేనే ఆరోగ్యం,పర్యావరణం రక్షితం అని సర్పంచ్ అన్నారు.రాబోయే వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అనంతరం పంచాయతీలో లో జరుగు పనులపై మరియు చేయవలసిన కార్యక్రమాలపై ప్రజలకు వివరించడం జరిగింది.చేయవలసిన కార్యక్రమాలపై చర్చించి నిర్ణయాలు తీసుకోవడం జరిగింది.అనంతరం ప్రజలు గ్రామసభలో తీసుకొని వచ్చిన దరఖాస్తులను స్వీకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ నుండి మండల వ్యవసాయ అధికారి అరుణ్ బాబు,ఎన్ఆర్ఈజీఎస్ నుండి టెక్నికల్ అసిస్టెంట్ తాటి సత్యం,ఐకెపి నుండి సిసి కే వెంకటేశ్వర్లు,విద్యాశాఖ నుండి మొగరాలగుప్ప పాఠశాల హెచ్ఎం స్వరూప భవాని,రెవిన్యూ డిపార్ట్మెంట్ నుండి జిపిఓ నరసింహారావు,అంగన్వాడి నుండి టీచర్ రవ్వ వసంత మాట్లాడటం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కురుసం సీత వార్డు సభ్యులు సున్నం భద్రమ్మ కనితి చిన్న వెంకటేశ్వర్లు బచ్చల చైతన్య కుమారి భూక్య అశోక్ భూక్య మంగమ్మ కీసరి రాజకుమార్ తనం పావని కోర్సా శ్రీకృష్ణ కోడిమే ముత్తయ్య మరియు అంగన్వాడి టీచర్లు సున్న మహాలక్ష్మి కుంజ ఆదిలక్ష్మి వేప విజయ వట్టం జయ హెల్త్ డిపార్ట్మెంట్ నుండి గూగులోతు జయ,బచ్చల పద్మ పంచాయతీ పెద్దలు శాస్త్ర బోయిన వెంకటేశ్వర్లు కోర్సా పాపారావు,గడ్డం బాబు,సున్నం వీరస్వామి పైద కోటేష్,పాయం ముత్తయ్య,భూక్య బాలు మరియు యువకులు పూనం నవీన్,చావ ప్రశాంత్,పట్టం వంశీ,రింగు బాలకృష్ణ పోడియం ప్రేమ్ కుమార్,కాకా రామకృష్ణ,గడ్డం రాజబాబు,మడకం కార్తీక్, కనితి వీరస్వామి,కోర్సా ముత్యాలు మరియు మహిళలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దోమలతో అనారోగ్యానికి గురవుతున్న 11వ వార్డు ప్రజలు

- కనీసం త్రాగునీరు సరఫరా సరిగా లేదని పట్టించుకునే నాధుడే కరువు
- గెలిచిన సర్పంచ్ స్థానికంగా ఉండకుండా సమస్యలు పరిష్కరించకుండా వేరే ప్రాంతాలలో నివాసం

ప్రజాదివాస్



పుల్కల్ పట్టణంలోని 11వ వార్డు ప్రజలు తీవ్ర దోమల బెడదలతో బాధపడుతున్నారు. కనీసం త్రాగునీరు సరఫరా సరిగా లేకపోవడంతో ప్రజలు సర్పంచ్ మీద తీవ్ర అసహనంతో ఉన్నారన్నారు . సర్పంచ్ గెలిచినప్పటి నుండి కనీసం మా 11 వార్డును సందర్శించలేరని కేవలం ఎలక్షన్ ప్రచారం చేసుకొని గెలుపొందిన నాటినుండి మా గ్రామంలో నివాసం లేకుండా వేరే పట్టణాలలో నివసిస్తున్నారు దోమల విషయమై గ్రామ సెక్రటరీ నీ బ్లీచింగ్ పౌడర్ కై సంప్రదిస్తే లేదు అని సమాధానం ఇచ్చారన్నారు. ఇకనైనా సర్పంచ్, గ్రామ సెక్రటరీ మా 11వ వార్డులో నెలకొన్న సమస్యలు అన్నిటిని పరిష్కరించాలని కోరుతున్నామని మీడియాతో తెలిపారు

# నిజామాబాద్ జిల్లా (టి జి ఎన్ పి డి సి ఎల్)లీగల్ అడ్వైజర్ గా నియామకమైన న్యాయవాది గటడి ఆనంద్

ప్రజాదివాస్



నిజామాబాద్ జిల్లా (టి జి ఎన్ పి డి సి ఎల్) న్యాయవాది గటడి ఆనంద్ నూతన లీగల్ అడ్వైజర్కు నియామక పత్రం అందజేసిన ఎస్ఈ రాజేశ్వర్ రావు విద్యుత్ పంపిణీ సంస్థ (టి జి ఎన్ పి డి సి ఎల్) నిజామాబాద్ జిల్లా న్యాయ సలహాదారుగా (డిస్ట్రిక్ట్ లీగల్ అడ్వైజర్) ప్రముఖ న్యాయవాది గటడి ఆనంద్ నియమితులయ్యారు. జిల్లా విద్యుత్ శాఖ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో టీజీఎన్పీడీసీఎల్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎస్ ఈ) పి.వి. రాజేశ్వర్ రావు ఆయనకు అధికారికంగా నియామక పత్రాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్జాపూర్ రమేష్ (డి ఈ), జె. శ్రీధర్ (ఏ డి ఈ), ఏ. సాయి తేజ (ఏ ఈ), పోశెట్టి (పి ఓ), చాంద్ పాషా (జే ఏ ఓ), శ్రీధర్ (జే ఏ ఓ) తదితర విద్యుత్ శాఖ అధికారులు పాల్గొని ఆనంద్ కు అభినందనలు తెలియజేశారు. లీగల్ అడ్వైజర్కు నియామక పత్రం అందజేసిన ఎస్ఈ రాజేశ్వర్ రావు విద్యుత్ పంపిణీ సంస్థ (టీ జి ఎన్ పీ డి సీ ఎల్) నిజామాబాద్ జిల్లా న్యాయ సలహాదారుగా (డిస్ట్రిక్ట్ లీగల్ అడ్వైజర్) ప్రముఖ న్యాయవాది గటడి ఆనంద్ నియమితులయ్యారు. జిల్లా విద్యుత్ శాఖ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో టీజీఎన్పీడీసీఎల్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎస్ ఈ) పి.వి. రాజేశ్వర్ రావు ఆయనకు అధికారికంగా నియామక పత్రాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మరియు ఆర్మూర్లో ప్రతి ఒక్కరూ శుభాకాంక్షలు తెలిపారు.

# స్తంభంపల్లి గ్రామ శివారులో డి ఈడ్ బిఈడ్ ఇంటిగ్రేటెడ్ కళాశాల ఎక్కడ ప్రశ్నిస్తున్న బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పత్తిపాక వెంకటేష్ వర్మ

ప్రజాదివాస్



జగిత్యాల జిల్లా వెలగటూర్ మండలం స్తంభంపల్లి గ్రామ శివారులో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినాక డీఈడ్ బి.ఈడ్ న్యాయ కళాశాల పారామెడికల్ ఇంటిగ్రేటెడ్ కళాశాల ఏర్పాటు చేస్తామన్న ప్రభుత్వ హామీలు ఏమి అయ్యాయని కళాశాలలు ఎక్కడ అని ప్రశ్నించిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్ వర్మ ఈ సందర్భంగా వెంకటేష్ వర్మ పాత్రికేయులతో మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మంజూరు చేసిన అగ్రికల్చర్ యూనివర్సిటీ కళాశాల ఎక్కడ గతంలో ఎస్సీ గిరిజన వెల్ఫేర్ సెక్రెటరీ ఐఏఎస్ అధికారి అలుగు వర్షిని వచ్చి స్థల పరిశీలన చేసి 50 ఎకరాలు కేటాయించి రెండు వందల కోట్లు మంజూరు చేపిస్తామని తెలియజేయడం జరిగింది కానీ మళ్ళీ తిరిగి ముఖం చూపలేదు అలుగు వర్షినిని ఈ ప్రదేశానికి వచ్చిన మనసటిరోజే ట్రాన్స్ఫర్ ఆర్డర్ ఇవ్వడం జరిగింది . ఇది పెద్ద చర్చకు దారితీసిందని ఇప్పటికైనా సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పందించి ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేయవలసిందిగా కోరుతూ గత ప్రభుత్వంలో ఇత్తనాలు ప్రాజెక్టుతో నష్టమని చెప్పి మీరు డిఈడి బిఈడి కళాశాల మరియు వ్యవసాయ కళాశాల పారామెడికల్ న్యాయ కళాశాల పనులు ప్రారంభిస్తామని చెప్పిన మాటను బరాబర్ నిలబెట్టుకోవాలని అలాగే గత ప్రభుత్వానికి ఇచ్చిన దళిత బంధు 10 లక్షలు ఇస్తే మీరు 12 లక్షలు ఇస్తామని చెప్పారు బీసీ బంధు కూడా పెంచి ఇస్తామని చెప్పారు మరిచిపోయారని ప్రశ్నించారు హామీలు చక్కగా నిలబెట్టుకోవాలని హితబోధ చేశారు వరి ధాన్యం ఇప్పటికీ ఈ ప్రాంతంలో ఎక్కడ చూసినా కుప్పలు కుప్పలుగా పడి ఉన్నాయని వర్షం వస్తే రైతుల గతి ఏందని మొక్కజొన్న లు కొనడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు అన్నిటికీ కారణం ఆ రోజు ఇత్తనాలు ప్రాజెక్టు వద్దన్నారు కానీ ఇత్తనాలు ప్రాజెక్టు ఉంటే ఈ ప్రాంత రైతులకు ఇలాంటి పరిస్థితి వచ్చి ఉండేది కాదని గుర్తు చేశారు అలాగే ఇతనల్ ప్రాజెక్టు ఉండడంతో వెల్గటూరు పాసిగామ స్తంభంపల్లి వెంకటాపూర్ గ్రామాల యువకులకు ఉద్యోగాలు దొరుకుతుండే మరి ఇత్తనాలు ప్రాజెక్టు వద్దంటరి కానీ వడ్లు కొనడం మొక్కలు కొనడం లేదు ఎందుకని ప్రశ్నించారు ఇప్పటికైనా ఈ ప్రాంత అభివృద్ధి గురించి ముఖ్యంగా వెలగటూరు మండల అభివృద్ధి గురించి పుష్కరాలు వస్తున్నాయి గోదావరి వెంట ఉన్న గ్రామాలలో పుష్కర ఘాట్లు తగు సౌకర్యాలు కల్పించాలని వీటన్నిటిపై రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ పట్టించుకోని ఈ ప్రాంతంలో కళాశాలలు ఏర్పాటు చేయాలని రైతులకు ఇబ్బంది లేకుండా వరి ధాన్యం మొక్కజొన్న కొనుగోలు జరపాలని కోరారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఉప్పునుంతల మండల కేంద్రంలో విచ్చలవిడిగా బెల్టు షాపులు

**– నిద్ర మత్తులో ఎక్సైజ్ అధికారులు.... గ్రామస్తులు**

ప్రజాదివాస్

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండల కేంద్రంలో కాలనీలలో రాత్రి 11 గంటలు దాటినా ఏ కిరాణం కొట్టు తట్టిన మద్యం అమ్మకాలు బెల్ట్ షాపులలో అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి మరో పక్కన గుడుంబా విచ్చలవిడిగా అమ్మకాలు చేసిన కష్టం చేతులారా మద్యం సారాకు జేబులు ఖాళీ అయిపోతున్నాయి. ఇది ఉప్పునుంతల గ్రామంలో ఏ వార్డు చూసినా రాత్రి పగలు తేడా లేకుండా అమ్మకాలు బహిర్గతంగా అదనపు రేట్లతో అమ్మకాలు కొనసాగిస్తున్నారు. మరో పక్కన ఎలాంటి అనుమతులు లేకుండా రోడ్ల పక్కన హోటల్ పేరుతో ఏర్పాటు చేసి సిట్టింగ్ ఏర్పాటు చేసి అందులో అన్ని రకాలు గా కావలసిన చికెన్ ఫ్రైలు. మటన్ ఫ్రై బోటి ఫ్రై లాంటివి సరఫరా చేస్తున్నారు రాత్రి 11, 12 గంటలు అయినా యదేచ్ఛగా అడిగేవాడే లేదని ఇష్టానుసారంగా అమ్మ కాలు కొనసాగిస్తున్నారు కొన్ని కొన్ని సందర్భాలలో రోడ్లపైనే తాగుతూ ఊగుతున్నారు. ఎవరైనా రాత్రి వేళల్లో వెళ్లాలంటే భయంతో వెళ్లే పరిస్థితులు దాపరిస్తున్నాయి. కనీసం ఎక్సైజ్ అధికారులు కానీ పోలీసులు గాని పర్యవేక్షణ గాని లేకపోవడంతో హద్దు అదుపు లేకుండా మారి బరితెగించి అధిక రేట్లతో మందు బాబులు దగ్గర వసూలు చేస్తున్నారు. ముఖ్యంగా యువకులు కూడా మద్యానికి బానిసలుగా అవుతున్నారు. ఏ గ్రేడ్ లో చూసిన ఎక్కడ చాటుగాను వస్తే అక్కడే బీరు సీసాలతో ప్రదర్శన మిస్తున్నారు. మద్యం ఒక ఫ్యాషన్ గా యువకులకు మారింది. కొన్ని కుటుంబాలు రోడ్డున పడి అప్పులు చేసే పరిస్థితులు వస్తున్నాయి. కొన్ని కుటుంబాలలో గుడుంబాకు సంబంధించి భార్యాభర్తల మధ్యన నిత్యం తగాదాలు చుట్టుపక్కల వారితో గొడవలకు దిగడం ఒకానొక సందర్భాలలో ఒకరిపై ఒకరు కొట్లాడుకోవడం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదుల వరకు వెళ్తున్నాయి. పోలీస్ అధికారులు చూసి చూడనట్టుగా వదిలేస్తున్నారు. ఎవరికి కూడా పనిష్మెంట్ లేకుండానే యధాతధంగా బానిసలు అవుతున్నారు. కనీసం వారికి కౌన్సిలింగ్ ఇచ్చి పరిస్థితులు కూడా ఎక్కడ కనబడడం లేదు. ఒకానొక సందర్భంలో మద్యం మత్తులో వాహనాలు నడుపుతు రోడ్డు యాక్సిడెంట్లు కూడా జరుగుతున్న సంఘటనలను చూస్తున్నాం. ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఇంటి యజమాని గాని ఇంట్లో పిల్లలు గాని దురదృష్టవశాత్తు ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. కొంతమంది యువకులు మాట్లాడుతూ కనీసం రాత్రి వేళల్లో గానీ ఎక్సైజ్ అధికారులు గానీ



పోలీస్ అధికారులు గానీ రోడ్డు పక్కన హోటల్స్ కిరణం షాప్ లు లాంటివి సకాలంలో మూయించాలని స్థానికులు కోరుతున్నారు. మూయని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కొంతమంది యువకులు డిమాండ్ చేస్తున్నారు. మా ఊరిలో కూలీ నాలి చేసుకుని కొంత గొప్ప కూడా పెట్టుకున్న పైసలు ఈ విధంగా ఖర్చు కావడంపై మహిళలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కనీసం మా గ్రామంలో అధికారులు పర్యవేక్షణ చేసి కొంత వరకు భయపెడితే మా కుటుంబాలు బాగుపడతాయనీ మహిళలు అధికారులను వేడుకుంటున్నారు. విషయంపై తక్షణమే తెలకపల్లి ఎక్సైజ్ సీఐ. ఎస్సై చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు యువకులు డిమాండ్ చేస్తున్నారు.

# కోనాపూర్‌లో ప్రత్యేక గ్రామసభ నిర్వహణ..

ప్రజాదివాస్



బీబీపేట్ మండలంలోని కోనాపూర్ గ్రామంలో శనివారం ప్రత్యేక గ్రామసభను నిర్వహించారు. గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమం, మౌలిక సదుపాయాల మెరుగుదల లక్ష్యంగా ఈ గ్రామసభను ఏర్పాటు చేసి పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా గ్రామంలో పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, వీబీజీ–ఆర్జీపీ పథకం అమలు, మొక్కల పెంపకం, పంటల మార్పిడి ద్వారా రైతులకు కలిగే ప్రయోజనాలు, విద్యుత్ సరఫరా మెరుగుదలతో పాటు ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులు, విపత్తు నిర్వహణ చర్యలు, రోడ్డు భద్రత, సైబర్ నేరాల నివారణ, డ్రగ్స్ నిర్మూలన వంటి అంశాలపై అధికారులు గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లు, గుడిసెలను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరును తెలుసుకుని, అవసరమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజేష్, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, ఎంపీడీవో పూర్ణచంద్రోదయ కుమార్, వ్యవసాయ అధికారి నరేందర్, పంచాయతీ కార్యదర్శి భరత్, జీపీఓ స్వామి, ఐకేపీ శ్రీనివాస్, ఏపీఎం, వివోలు, గ్రామస్తులు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, విద్యుత్ శాఖ అధికారులు, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు. గ్రామాభివృద్ధికి సంబంధించి ప్రజల అభిప్రాయాలను సేకరించి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

# చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి మొక్కల సాగు వెలుగులోకి నలుగురు వ్యక్తులు అదుపులో

ప్రజాదివాస్

శనివారం నాడు విశ్వసనీయ సమాచారం మేరకు చేవెళ్ల గ్రామంలోని చైత్ర రెస్టారెంట్ వెనుక ఉన్న ప్రీకాస్ట్ వాల్ తయారీ ప్రాంగణంలో కొందరు వ్యక్తులు నిషేధిత గంజాయి మొక్కలను పెంచుతున్నారని తెలిసింది. అట్టి సమాచారం మేరకు పోలీసు బృందం పంచులు మరియు క్లూస్ టీం సమక్షంలో సదరు ప్రాంతంలో తనిఖీలు నిర్వహించింది. తనిఖీల సందర్భంగా అక్కడ నివాసముంటున్న నలుగురు వ్యక్తుల గదులను పరిశీలించగా ఒక ఎండిపోయిన గంజాయి మొక్క, ఒక సగం ఎండిన గంజాయి మొక్క లభించాయి. అనంతరం గదుల వెనుక భాగాన్ని తనిఖీ చేయగా మరో పచ్చి గంజాయి మొక్క నాటినట్లు గుర్తించారు. పోలీసులు, వీ=ా





జప్తవజవశ్రీశ్రీఖ

హీూా జప్తవజవశ్రీశ్రీఖ పంచులు మరియు క్లూస్ టీం సమక్షంలో స్వాధీనం చేసుకున్న మొక్కలను తూకం వేయగా ఒక ఎండిన మొక్క మరియు ఒక సగం ఎండిన మొక్క కలిపి సుమారు 2.100 కిలోల బరువు ఉండగా, పచ్చి గంజాయి మొక్క సుమారు 1.050 కిలోల బరువు ఉన్నట్లు నిర్ధారించబడింది. స్వాధీనం చేసుకున్న గంజాయి మొక్కలను చట్టపరమైన విధానాల ప్రకారం సీజ్ చేసి సీల్ వేశారు. ఈ కేసులో బీహార్ రాష్ట్రానికి చెందిన నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి మీద చీణూా చట్టం కింద కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు చేపట్టబడింది. గంజాయి వంటి నిషేధిత మాదకద్రవ్యాల సాగు, వినియోగం మరియు విక్రయం ప్రజల ఆరోగ్యం, కుటుంబాలు మరియు సమాజంపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతాయని పోలీసు శాఖ ప్రజలకు సూచిస్తోంది. ఇలాంటి కార్యకలాపాలపై సమాచారం ఉన్నట్లయితే వెంటనే సమీప పోలీసు స్టేషన్‌కు లేదా డయల్–100/112కు సమాచారం అందించాలని కోరారు

# అచ్చంపేట పట్టణ పరిశు భ్రత వార్డు సభ నిర్వహణ

**ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ మురళి**



ప్రజాదివాస్

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మున్సిపాలిటీ కేంద్రంలోని మారుతి నగర్ 20 ఓ12వ వార్డులో అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ మురళి ఆధ్వర్యంలో వార్డు సభ నిర్వహించడం జరిగింది . ఈ సభ ఉద్దేశం ఏమనగా వార్డులో ఉన్న సమస్యలు

1.పచ్చదనం –పరిశుభ్రత 2.నీటి సంరక్షణ –ఇంకుడు గుంతలు 3.ఘన వ్యర్థ నివారణ మరియు వార్డులో ఉన్న సమస్యలపై ఈ వార్డు సభ నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ మురళి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఖాదర్ పాషా, 20వ వార్డు మాజీ కౌన్సిలర్ రమేష్ రావు, 12వ వార్డు మాజీ కౌన్సిలర్ ఖాజాబీ, 20వ వార్డు ఇన్చార్జి లక్ష్మణ్ బాబు, కో ఆప్షన్ నెంబర్ షమీం, వార్డ్ ఆఫీసర్ గణేష్, కావ్య, వార్డ్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# సురక్షిత సమాజ నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యం కీలకం: ఎస్సై మధుసూదన్ రెడ్డి

ప్రజాదివాస్

సమాజంలో నేరాల నియంత్రణ, మహిళలు మరియు చిన్నారుల భద్రత కోసం ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని సంగారెడ్డి రూరల్ ఎస్సై మధుసూదన్ రెడ్డి అన్నారు. ఆయన మాట్లాడుతూ, పోలీసు శాఖ మరియు ప్రజల మధ్య సమన్వయాన్ని పెంపొందించేందుకు ఈ కార్యక్రమం ఒక వేదికగా నిలుస్తుందన్నారు. సమాజంలో జరిగే అనుమానాస్పద ఘటనలు, వేధింపులు, నేరాలకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలు వెంటనే పోలీసులకు అందిస్తే నేరాలను ప్రారంభ దశలోనే అరికట్టడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. మహిళలు, యువత, విద్యార్థులు తమ పరిసరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. ప్రతి పౌరుడు పోలీసులకు సహకరిస్తే సమాజంలో శాంతిభద్రతలు మరింత బలోపేతం అవుతాయని తెలిపారు. నేటి పరిస్థితుల్లో సీసీ కెమెరాలు నేరాల నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తున్నాయని, ప్రజలు తమ ఇళ్లు, వ్యాపార సంస్థలు మరియు ప్రధాన కూడళ్ల వద్ద సీసీ



కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మహిళలు, చిన్నారుల భద్రతకు సంబంధించిన అంశాల్లో ఎలాంటి రాజీ ఉండదని, ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదుపై పోలీసులు తక్షణమే స్పందిస్తారని స్పష్టం చేశారు. ప్రజల అప్రమత్తత, పోలీసుల బి సేవాభావం కలిసి పనిచేస్తే నేర రహిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని ఎస్సై మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు.

# అమ్మ పేరు మీద మొక్కలు నాటే కార్యక్రమం

**ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరు మీద ఒక మొక్క నాటాలి: వార్డ్ మెంబర్ నిరంజన్.**

ప్రజాదివాస్



బస్వాపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన ఐదు రోజుల కార్యక్రమాల షెడ్యూల్ ప్రకారం ఈరోజు అమ్మ పేరు మీద ఒక ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్ లందరూ మొక్కలు నాటడం జరిగింది. గ్రామంలోని ప్రతి ఒక్క యువత ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు అవ్వాలని ప్రతి ఒక్కరీ సహకారంతో మన గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించుకుందామని నూతన పంచాయతి సెక్రటరీ రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉప సర్పంచ్ రాజు వినోద వార్డు మెంబర్ లు నిరంజన్, సుధాకర్, ప్రభాకర్ గ్రామ పెద్దలు మాణిక్ రెడ్డి శిరసాగర్ రెడ్డి మాజీ సర్పంచ్ శుభాష్ గౌడ్ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింలు గ్రామ ప్రజలు మచ్చేందర్ మాణిక్యం మైబు తదితరులు పాల్గొన్నారు

# జంగయ్యా... ఆలోచన అదిరిందయ్యా..

ఉపాధి పథకానికి వచ్చిన కూలీ హాజరు నమోదుకాకపోవడంతో అక్కడి వారంతా ఆందోళన చెందారు. రోజూ పనికి వచ్చే కూలీ జంగయ్య హాజరు నమోదుకాకపోవడానికి కారణం ఆయన గుండుగీసుకోవడమేనని గుర్తించారు. ఓ చక్కటి ఉపాయంతో సమస్యను పరిష్కరించుకోగలిగారు..వివరాలిలా...నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం మార్చాల గ్రామానికి చెందిన గోరటి జంగయ్య సమీప బంధువులు చనిపోవడంతో గుండు గీయించుకొన్నారు. రోజూలాగే శుక్రవారం ఉపాధి పథకం పనులకు హాజరయ్యారు.



## రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభలో పాల్గొన్న నల్లమల వాసులు

– పదవులు పొందిన వారికి సన్మానం చేసిన శంభు వెంకటరమణ

ప్రజాదివాస్



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మన్ననూర్ గ్రామంలో హైదరాబాద్ లో ఈ మధ్యన రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభలో నూతనంగా పదవులు పొందిన వారికి ఆర్యవైశ్య సంఘం తరఫున ఘనంగా సన్మానించారు. ఆర్యవైశ్యులు అన్ని రంగాలలో కూడా ముందుండాలని వ్యాపారం ఒకటే కాదని రాజకీయాల్లో కూడా ముందు రావాలని ప్రొఫెషనల్ రాష్ట్ర కార్యదర్శి సంభూ వెంకటరమణ పిలుపునిచ్చారు. స్వయంగా తాను ఆ విధానాన్ని పాటిస్తున్నానని ఆయన తెలిపారు. మీరు కూడా అన్ని రంగాలలో కూడా ఆర్యవైశ్యులు తక్కువేమీ కాదని రుజువు చేసుకోవాలని ఆర్యవైశ్యుల గురించి ఆయన కోరారు. ఈ మధ్యకాలంలో ఆర్యవైశ్య మహాసభ రీజనల్ మేనేజర్ గా నియమితులైన జూలూరు సత్యనారాయణ పుష్పగుచ్ఛంతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నల్లముల ప్రాంత ఆర్యవైశ్యులు రాష్ట్ర నాయకులు పూరి శ్రీనివాసులు, నీల కుమారస్వామి, సోమ శ్రీనివాసులు, సబ్బు శ్రీనివాసులు, శంభు కుమార్ స్వామి ఉమామహేశ్వర పాలకమండలి సభ్యురాలు శంభు శోభ, రాజేశ్వరి, పద్మ, సోమ పావని, శంభు లక్ష్మి, తదితర ఆర్య వైశ్యులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కొండాపూర్ మండలం గొల్లపల్లి గ్రామ సభలో పాల్గొన్న జిల్లా ఎస్పీ

– మహిళల భద్రత, భరోసా సెంటర్, షీ-టీమ్స్ పనితీరు, సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్,







ప్రజాదివాస్

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో నిర్వహిస్తున్న గ్రామ సభల్లో జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది చురుకుగా పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. ఈ సందర్భంగా కొండాపూర్ మండలం గొల్లపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, జిల్లాలో మహిళల భద్రతకు పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మహిళలపై జరుగుతున్న వివిధ రకాల నేరాలు, పోక్సో, అత్యాచార కేసుల్లో భరోసా కేంద్రం పనితీరు, మహిళల రక్షణ కోసం షీ-టీమ్స్ అందిస్తున్న సేవలు, సైబర్ నేరాల నివారణ చర్యలు, అత్యవసర సేవల వినియోగం తదితర అంశాలపై ప్రజలకు వివరించారు. సబ్‌డివిజన్‌ల వారీగా ఏర్పాటు చేసిన షీ-టీమ్ బృందాలు పాఠశాలలు, కళాశాలలు, బస్ స్టాండ్లు మరియు ప్రజలు రద్దీగా ఉండే ప్రాంతాల్లో గస్తీ నిర్వహిస్తూ ఆకతాయిలకు చెక్ పెడుతున్నాయి. అదే విధంగా మహిళలపై జరుగుతున్న నేరాలు, పోక్సో చట్టం, అత్యాచార నిరోధక చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. వివిధ పోలీసు స్టేషన్లలో నమోదైన పోక్సో, అత్యాచార కేసుల్లో బాధిత మహిళలకు అవసరమైన అన్ని రకాల మెడికో-లీగల్ సేవలను ఒకే గొడుగు కింద అందిస్తూ, బాధిత మహిళల్లో ఆత్మస్థైర్యం నింపేందుకు భరోసా కేంద్రం ద్వారా సహాయ సహకారాలు అందించడం జరుగుతోంది అన్నారు. మహిళలు పని ప్రదేశాల్లో గానీ, ఇతర ప్రాంతాల్లో గానీ ఎలాంటి సమస్యలను ఎదుర్కొన్నా వెంటనే జిల్లా షీ-టీమ్ నంబర్ 8712656772 లేదా ఉమెన్ హెల్ప్ లైన్ నెంబర్-181/ డయల్-100కు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్నా నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని, జిల్లా ప్రజల రక్షణలో జిల్లా పోలీసు శాఖ కట్టుబడి ఉందని అన్నారు. సైబర్ నేరాల గురించి వివరిస్తూ, తక్కువ పెట్టుబడులతో అధిక లాభాలు వస్తాయని సైబర్ నేరగాళ్లు వేసే వలలో అమాయక ప్రజలు మోసపోతున్నారని తెలిపారు. మొదట కొంత డబ్బు వచ్చినట్లు చూపించి, అనంతరం భారీ మొత్తాలు పెట్టుబడి పెట్టేలా ప్రలోభపెట్టి మోసాలకు పాల్పడుతున్నారని అన్నారు. ఆన్‌లైన్‌లో అపరిచితులతో పరిచయాలకు దూరంగా ఉండాలని, తెలియని లింకులు లేదా ఏపీకే (ఆప్లికేషన్) ఫైళ్లను ఓపెన్ చేసి మోసపోవద్దని సూచించారు. పార్సిల్ లేదా కొరియర్ పేరుతో కూడా మోసాలకు పాల్పడుతున్నారని, అత్యాశకు పోయి సైబర్ నేరాల బారిన పడవద్దని హెచ్చరించారు. ముఖ్యంగా సైబర్ నేరాల బారిన పడుతున్న వారిలో విద్యావంతులే అధికంగా ఉన్నారని, సైబర్ నేరాలపై అవగాహన పెంచుకొని గ్రామ స్థాయిలో ప్రజలకు చైతన్యం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా గొల్లపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ప్రారంభించారు. సీసీ కెమెరాల ప్రాధాన్యతను వివరిస్తూ, నేరాలు జరిగిన తర్వాత వాటిని ఛేదించడానికే కాకుండా, నేరాలను ముందుగానే నివారించడంలో కూడా సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని జిల్లా ఎస్పీ తెలిపారు. మునిపల్లి మండలంలో నిర్వహించిన గ్రామ సభలో అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి పాల్గొని మహిళల రక్షణ కోసం ప్రభుత్వం, పోలీసు శాఖ అందిస్తున్న సేవల గురించి వివరించారు. గ్రామస్థులు చట్టాలపై అవగాహన కలిగి, చట్టాలకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో సంగారెడ్డి డిఎస్పీ సత్యయ్య గౌడ్, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ సర్పంచ్, గ్రామస్థులు, మహిళలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లాలోని అమీన్పూర్ నందు గల ది నెస్ట్ వృద్ధాశ్రమం నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సందర్శించారు.





ప్రజాదివాస్

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి సుచనలతో జిల్లా న్యాయ సేవ్షధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య అమీన్పూర్ లోని ది నెస్ట్ వృద్ధాశ్రమాన్ని సందర్శించారు ఈ సందర్భంగా వారు అక్కడ నివసిస్తున్న వృద్ధులను కలుసుకొని వారి ఆరోగ్య పరిస్థితులు, జీవన పరిస్థితులు, అవసరాలు మరియు సంక్షేమ సౌకర్యాల గురించి వివరంగా తెలుసుకున్నారు. వృద్ధుల భాగోగలును పరిశీలించిన అనంతరం, వారికి ప్రభుత్వం అందిస్తున్న హక్కులు మరియు సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా మెయింటెనెన్స్ అండ్ వెల్ఫేర్ ఆఫ్ సీనియర్ సిటిజెన్స్ యాక్ట్, 2007 ప్రకారం వృద్ధులకు ఉన్న చట్టపరమైన హక్కులు, వారి పిల్లలు లేదా బంధువులు పోషణ బాధ్యతలు నిర్వర్తించని సందర్భంలో ట్రిబ్యునల్‌ను ఆశ్రయించే విధానం గురించి వివరించారు. వృద్ధుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని, అవసరమైన న్యాయ సహాయం ఉచితంగా అందిస్తుందని కార్యదర్శి గారు తెలిపారు. వృద్ధుల సంక్షేమం కోసం న్యాయ సేవాధికార సంస్థ నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుందని కూడా వారు పేర్కొన్నారు. వృద్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని వారికి సకాలంలో వైద్య సేవలు అందించాలన్నారు. న్యాయ సేవాధికార సంస్థ యొక్క టోల్ ఫ్రీ నెంబర్ 15100 నందు కూడా ఫిర్యాదు చేయవచ్చు. ఈ సదస్సు నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య , ది నెస్ట్ వృద్ధాశ్రమం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 20 వ తారీకున భద్రాద్రి కొత్తగూడెం జిల్లావ్యాప్తంగా జరిగే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి.

– జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. ప్రేమలత

ప్రజాదివాస్



తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు, ఈ నెలజూన్ 20న (శనివారం)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని కోర్టులలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.ప్రేమలత మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి ఎం. రాజేందర్ శనివారం ఒక ప్రకటన లో వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కక్షిదారులు తమ పెండింగ్ కేసులను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవడానికి లోక్ అదాలత్ ఒక అద్భుతమైన అవకాశమని పేర్కొన్నారు. రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు చెక్ బౌన్స్ కేసులు (ఎన్ ఐ యాక్ట్ కేసెస్ ) బ్యాంకు రికవరీ కేసులు మోటార్ వాహన ప్రమాద నష్టపరిహార కేసులు (ఎంవీఓ పి ) వివాహ బంధానికి సంబంధించిన కేసులు ఆస్తి పంపకాల వివాదాలు, అద్దె వివాదాలు మరియు ఇతర సివిల్ కేసులు డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు ఇ - చలాన్ కేసులు సైబర్ క్రైమ్ కేసులు చిన్న చిన్న దొంగతనం కేసులు టెలిఫోన్ కేసులు మనోవర్తి కేసులు కొట్టుకున్న కేసులు బ్యాంకు కేసులు మొదలైన కేసులను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరిగే పని లేకుండా తక్షణమే తుది తీర్పు లభిస్తుందని తెలిపారు. ఇక్కడ గెలుపోటములు ఉండవని, ఇరుపక్షాల అంగీకారంతోనే నిర్ణయం జరుగుతుందని అన్నారు. దీనిపై మళ్ళీ అప్పీలుకు వెళ్లే అవకాశం ఉండదని తెలిపారు. జిల్లాలోని కక్షిదారులు, ప్రతివాదులు తమ న్యాయవాదుల ద్వారా లేదా నేరుగా సంబంధిత కోర్టులలో సంప్రదించి తమ కేసులను లోక్ అదాలత్ జాబితాలో చేర్చుకోవాలని మరియు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కోర్టుల చుట్టూ తిరిగే శ్రమను, ఖర్చును తగ్గించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కోరారు.

## సంగారెడ్డి లో మరో 210 మంది చిన్నారులకు సైకిళ్ళు అందజేసిన జగ్గారెడ్డి

సంగారెడ్డి జిలా ప్రజాదివాస్ జూన్ 6.

టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యం లో చిన్నారులకు విడతలవారీగా సైకిళ్ళ పంపిణీ కార్యక్రమం కొనసాగుతోంది. ఇప్పటి వరకు 400 మంది చిన్నారులకు సైకిళ్ళు పంపిణీ చేసిన జగ్గారెడ్డి శనివారం మరో 210 మంది చిన్నారులకు సైకిళ్ళు పంపిణీ చేశారు. చిన్నారుల్లో ఉత్సాహం, ఆరోగ్యం, చదువు పట్ల ఆసక్తి పెంచడమే లక్ష్యంగా జగ్గారెడ్డి ఈ కార్యక్రమం చేపడుతున్నారు. స్థానిక పిఎస్సార్ గార్డెన్ లో ఈ సైకిళ్ళ పంపిణీ కార్యక్రమం జరిగింది. ప్రతీ ఒక్క చిన్నారికి జగ్గారెడ్డి స్వయంగా సైకిల్ అందజేశారు. ఐదు సంవత్సరాలు మొదలుకుని 15 సంవత్సరాల వరకు ఉన్న పిల్లలకు సైకిళ్ళు అందజేశారు. చిన్నారులకు,బాలురకు, బాలికలకు ప్రత్యేకంగా సైకిళ్ళు అందజేశారు. గత వారం టోకెన్ లు ఇచ్చిన వారికి శనివారం సైకిళ్ళు పంపిణీ చేశారు. టోకెన్ లు లేని చిన్నారుల కు మరోసారి సైకిల్ లు పంపిణీ చేసేందుకు వీలుగా అందరి చిన్నారుల ఆధార్ కార్డు, పేరెంట్స్ ఫోన్ నెంబర్స్ తో కూడిన వివరాలు తీసుకోవాలని జగ్గారెడ్డి నిర్వాహకులకు సూచించారు. సైకిళ్ళు రాని చిన్నారులు ఎవరు ఆందోళన పడవద్దని, పేర్లు నమోదు చేసుకున్న వారందరికీ సైకిళ్ళు పంపిణీ చేస్తానని జగ్గారెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జార్జ్, టౌన్ ప్రెసిడెంట్



కిరణ్ గౌడ్, నాయకులు కూన సంతోష్, మహేష్ , సుదీప్ తదితరులు పాల్గొన్నారు ఇట్లు సంగారెడ్డి కాంగ్రెస్ పార్టీ

# తెలంగాణ జూనియర్ఎ-7ం టోర్నమెంట్ ముగింపు వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్.

ప్రజాదివాస్

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గ పరిధిలోని సదాశివపేటలో ఉన్న ఔశీఃంవఅ ఖఅఱఙవతీంఱ్‌ఎలో సంగారెడ్డి రగ్బీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ జూనియర్ బాలురు, బాలికల రగ్బీ-7ం టోర్నమెంట్ ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ గారు మాట్లాడుతూ, క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పోటీ తత్వం, నాయకత్వ లక్షణాలను పెంపొందించే శక్తివంతమైన సాధనమని పేర్కొన్నారు. నేటి యువత విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించి రాష్ట్రం, దేశానికి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. రగ్బీ వంటి జట్టు క్రీడలు పరస్పర సహకారం, సమన్వయం, మానసిక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని పేర్కొంటూ, గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులు వెలుగులోకి రావడానికి ఇలాంటి రాష్ట్రస్థాయి పోటీలు కీలక వేదికలుగా






నిలుస్తున్నాయని అన్నారు. యువ క్రీడాకారులకు అవసరమైన ప్రోత్సాహం, అవకాశాలు కల్పించేందుకు సమాజంలోని ప్రతి వర్గం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం టోర్నమెంట్ విజేతలకు ట్రోఫీలు ప్రదానం చేసి అభినందించారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి క్రీడాకారుడు క్రీడాస్ఫూర్తిని చాటుతూ అత్యుత్తమ ప్రతిభ కనబర్చారని ప్రశంసించారు. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో రాణించి తెలంగాణకు మరిన్ని విజయాలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

క్రీడా రంగ అభివృద్ధి యువత సాధికారతకు కీలకమని పేర్కొంటూ, క్రీడాకారులకు అవసరమైన ప్రోత్సాహం అందించడంలో తన వంతు సహకారం ఎల్లప్పుడూ కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి రగ్బీ అసోసియేషన్ అధ్యక్షులు శశికుమార్, ఉపాధ్యక్షులు ప్రవీణ్, సూర్య, వోక్స్‌సెన్ విశ్వవిద్యాలయం స్పోర్ట్స్ హెడ్ విశాల్, కోచ్‌లు, క్రీడాకారులు, క్రీడాభిమానులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, వీూ= యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బీరంగూడ, పటాన్చెరు, రామచంద్రాపురం డివిజన్లలో ఎమ్మెల్యే జిఎంఆర్ సుడిగాలి పర్యటన.

- అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి కాలనీలలో క్షేత్రస్థాయి పర్యటన..
- ప్రజల సమస్యలు తెలుసుకుంటూ.. పరిష్కారానికి చర్యలు..
- ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత..



ప్రజాదివాస్

బీరంగూడ అయ్యప్ప దేవాలయం నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తామని హామీరామచంద్రాపురంలో బీరప్ప దేవాలయం నిర్మాణానికి శంకుస్థాపన..అడ్డంకులు లేకుండా ఇసుక బావి నుండి బిహెచ్ఎల్ బస్ డిపో వరకు సిసి రోడ్డు నిర్మాణ పనులు పటాన్చెరు సింఫనీ కాలనీలో ఈ నెల 18న నూతన దేవాలయాల నిర్మాణాలకు శంకుస్థాపన.

# త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సనత్‌నగర్ టిమ్స్ ప్రారంభం

- ఏర్పాట్లను సమీక్షించిన ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

ప్రజాదివాస్

హైదరాబాద్ సనత్‌నగర్‌లో నిర్మించిన అత్యాధునిక టిమ్స్ (౧×మీా) హాస్పిటల్ ప్రారంభానికి సంబంధించిన ఏర్పాట్లను ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ శనివారం పరిశీలించారు. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా ఈ హాస్పిటల్‌ను ప్రజలకు అంకితం చేయనున్న నేపథ్యంలో హాస్పిటల్ సంసిద్ధతపై మంత్రి సమగ్ర సమీక్ష నిర్వహించారు. హాస్పిటల్‌లోని ూ, దీ, జ బ్లాకులను సందర్శించిన మంత్రి ఓపీ రిజిస్ట్రేషన్, ఇన్‌పేషెంట్ వార్డులు, ఎమర్జెన్సీ విభాగం, ఐసీయూలు, ఆపరేషన్ థియేటర్లు, సీటీ స్కాన్, ఎంఆర్ఐ, డయాగ్నస్టిక్స్, ల్యాబొరేటరీలు, బ్లడ్ బ్యాంక్, మెకనైజ్డ్ ల్యాండ్రీ, సెంట్రలైజ్డ్ కిచెన్, ఫార్మసీ తదితర విభాగాలను పరిశీలించారు. హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన అత్యాధునిక వైద్య పరికరాలు, మౌలిక వసతులు, వైద్య సేవల నిర్వహణ వ్యవస్థలను స్వయంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. హాస్పిటల్ ప్రారంభానికి ముందు పెండింగ్‌లో ఉన్న అన్ని పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆర్ అండ్ బీ, ఆరోగ్యశాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నీటి సరఫరా, విద్యుత్, పారిశు ధ్యం, సెక్యూరిటీ, ఫైర్ సేఫ్టీ వ్యవస్థలను





అత్యున్నత ప్రమాణాలతో సిద్ధం చేయాలని సూచించారు ఓపీ కౌంటర్లు, రిజిస్ట్రేషన్ కౌంటర్లు, హెల్ప్ డెస్క్‌లు, ఫార్మసీ సేవలు, వెయిటింగ్ ఏరియాలను మరింత పటిష్టంగా ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. సీటీ స్కాన్, ఎంఆర్ఐ, డిజిటల్ ఎక్స్‌రే, అల్ట్రాసౌండ్ తదితర ఆధునిక యంత్రాలు పూర్తిస్థాయిలో రోగులకు అందుబాటులో ఉండేలా అవసరమైన డాక్టర్లు, టెక్నీషియన్లు, సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని అధికారులకు ఆదేశించారు. గుండె సంబంధిత వ్యాధుల చికిత్సలు, అవయవ మార్పిడి శస్త్రచికిత్సలకు ఈ హాస్పిటల్‌ను సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. క్యాథ్‌ల్యాబ్‌లు, ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ సదుపాయాలు, అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. పేదలకు కార్పొరేట్ స్థాయి సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను అందించాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి లక్ష్యానికి అనుగుణంగా సనత్‌నగర్ టిమ్స్ హాస్పిటల్‌ను అభివృద్ధి చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలకు ప్రపంచస్థాయి వైద్య సేవలు అందించగల అత్యుత్తమ వైద్య సంస్థగా టిమ్స్ నిలవాలని అధికారులకు మంత్రి దిశానిర్దేశం చేశారు. రోగులతో పాటు వారి సహాయకులకు కూడా మెరుగైన సౌకర్యాలు కల్పించాలని మంత్రి సూచించారు. ధర్మశాల, క్యాంటీన్లు, పార్కింగ్ సదుపాయాలు, హాస్టల్ బ్లాకులు, ఇతర సహాయక సేవలను కూడా సమగ్రంగా అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ నిర్వహణ, వైద్య సేవలు, మానవ వనరులు, నాన్ మెడికల్ సర్వీసులు, భద్రత, పారిశుధ్యం తదితర అంశాలపై అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించి అవసరమైన సూచనలు చేశారు. సమావేశంలో ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా జడ్ చొంగ్తు, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నరేంద్ర కుమార్, నిమ్స్ డైరెక్టర్ బీరప్ప, ఆర్ అండ్ బీ, ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# గ్రామ సభ సమావేశంలో గ్రామాభివృద్ధిపై చర్చ

ప్రజాదివాస్



నర్సాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఈరోజు గ్రామ సభ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో గ్రామ ప్రజల సమస్యలు, గ్రామాభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, పారిశుధ్యం, తాగునీటి సౌకర్యాలు, వీధి దీపాల నిర్వహణ, రోడ్ల అభివృద్ధి వంటి పలు ముఖ్య అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారిణి, పంచాయతీ సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు, గ్రామ ప్రజాప్రతినిధులు మరియు గ్రామ పెద్దలు పాల్గొని గ్రామంలో ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలపై చర్చించారు. గ్రామ ప్రజలు తమ అవసరాలు, సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురాగా, వాటిని ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు అధికారులు హామీ ఇచ్చారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై సమీక్ష నిర్వహించి అర్హులైన ప్రతి కుటుంబానికి పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు, ఉపాధి హామీ పథకం, పారిశుధ్య కార్యక్రమాలు మరియు గ్రామాభివృద్ధి పనుల పురోగతిపై కూడా సమావేశంలో చర్చ జరిగింది. గ్రామంలో పారదర్శక పాలన, ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని అధికారులు పేర్కొన్నారు. గ్రామ ప్రజలు కూడా అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. ఈ గ్రామ సభ సమావేశం గ్రామాభివృద్ధికి దోహదపడేలా సానుకూల వాతావరణంలో కొనసాగి, గ్రామ సమస్యల పరిష్కారానికి సంబంధించి పలు కీలక నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

# అభివృద్ధి పథకంలో పుల్కల్ మండలాన్ని ప్రథమ స్థానంలో నిలుపుతాం

- పుల్కల్ గ్రామ అభివృద్ధి కోసం మంత్రి దామోదర్ రాజనర్సింహ ఏ నలేని కృషి
- తమ మంత్రి దామోదర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుర్గారెడ్డి

ప్రజాదివాస్

ఉన్న ప్రతి ఒక్క గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు తమ మంత్రివర్యులైన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పుల్కల్ మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు సిద్ధంగా ఉన్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుర్గారెడ్డి అన్నారు ఈ సందర్భంగా వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఉల్కల్ మండలంలో ఉన్న ప్రతి గ్రామానికి ప్రత్యేక నిధులు కేటాయించి అన్ని గ్రామా లను అభివృద్ధి పథంలో నడిపేందుకు మంత్రివర్యులు సిద్ధంగా ఉన్నారన్నారు ఇప్పటికే పలు గ్రామాలలో మంత్రివర్యులు కేటాయించిన ప్రత్యేక నిధులతో పలు గ్రామాలలో మంచినీటి బోర్లు వేయించారు మరికొన్ని గ్రామాలలో ఇతర పనులు చేయడం జరిగిందన్నారు కొన్ని గ్రామాలలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సర్పంచ్ పదవులు చేపట్టిన వారు గెలిచి ఆరు నెలలు గడుస్తున్న గ్రామాల పట్ల ఏ మాత్రం శ్రద్ధ చూపకపోవడం దురదృష్టకరమన్నారు బి ఆర్ ఎస్ పార్టీ సర్పంచులు చేసింది ఏమీ లేదన్నారు పల్లెల్లో సర్పంచులు పట్టణాల్లో మొఖం వేయడం ఏంటని వారు ప్రశ్నించారు గత స్థానిక సంస్థల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో బి. ఆర్. ఎస్ సర్పంచులు పూర్తిగా విఫలం చెందారని ఆయన దుయ్యబట్టారు ప్రజల అభివృద్ధి కోసం అనునిత్యం పాటుపడే వ్యక్తి కేవలం దామోదర్ రాజనర్సింహ అని వారన్నారు అట్టి తమ



నాయకుని పై అసత్య ఆరోపణలు ఎవరైనా చేస్తే వారు ఎంతటి వారైనా సహించేది లేదన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు. తదితరులు పాల్గొన్నారు

# సంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కె. లలితా దేవి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఆరోగ్య మిత్రల నియామకానికి సంబంధించిన పరీక్షను నిర్వహించారు.

ప్రజాదివాస్



అనంతరం ఆర్.సి. పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి లేబర్ రూమ్, ప్రయోగశాల (ల్యాబ్), వ్యాక్సినేషన్ రూమ్‌ల నిర్వహణను పరిశీలించారు. ఆసుపత్రిలో పరిశు భ్రత, సేవల నిర్వహణ సంతృప్తికరంగా ఉండటంతో మెడికల్ ఆఫీసర్‌ను అభినందించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య మరింత పెరిగేలా ప్రజలను ప్రోత్సహించాలని సూచించారు. ఆసుపత్రిని నిర్దేశిత సమయాలకు అనుగుణంగా తెరిచి ఉంచాలని, విధులకు ఆలస్యంగా హాజరయ్యే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించి ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించాలని సిబ్బందికి సూచించారు.

# ప్రజాపాలన-99 రోజుల కార్యక్రమంలో అవగాహన సందేశాలు

**మహిళల భద్రత, రోడ్డు భద్రతపై డీసీపీ అంకిత్ కుమార్ శంఖ్వార్ సూచనలు**



ప్రజాదివాస్

ఆత్మకూర్ మండలంలోని అక్కంపేట గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన--99 రోజుల కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ శంఖ్వార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. మహిళల భద్రత, "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రతా కార్యక్రమం, మాదకద్రవ్యాల దుర్వినియోగ నివారణ, రోడ్డు ప్రమాదాల నియంత్రణతో పాటు సామాజిక భద్రత కోసం సీసీ కెమెరాల ఏర్పాటు, నిర్వహణ ప్రాముఖ్యతపై ఆయన విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పార్కల్ ఏసీపీ సతీష్ బాబు, ఆత్మకూర్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఆర్. సంతోష్ పాల్గొన్నారు. ప్రజలు చట్టాలను పాటిస్తూ భద్రతా చర్యలపై అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. కార్యక్రమానికి ఆత్మకూర్ ఎంపీడీఓ, ఎంఈఓ, అక్కంపేట సర్పంచ్ సంబయ్య, విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్‌తో పాటు పలువురు అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అక్కంపేట ప్రభుత్వ పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి బసరీ మహేష్ 600 మార్కులకు 569 మార్కులు సాధించి ఐఐఐటీ బసారాలో ప్రవేశం పొందినందుకు డీసీపీ అంకిత్ కుమార్ శంఖ్వార్ ప్రత్యేకంగా సత్కరించారు. విద్యార్థి ప్రతిభను అభినందిస్తూ ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ సత్కారం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# మర్పల్లి లో హోటల్ భవనం పైకప్పు కూలి 4గురు గాయపడిన ఘటన పై రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ విచారం వ్యక్తం చేశారు.

ప్రజాదివాస్



వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల కేంద్రంలో ఉన్న హోటల్ భవనం పైకప్పు కూలి 4గురు గాయపడిన ఘటన లో క్షతగాత్రులను సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికీ తరలించారు. గాయపడిన వారిలో ఇద్దరు స్థానిక ప్రవేట్ ఆసుపత్రి కి వెళ్ళారు. మిగిలిన ఇద్దరు సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ను ఆదేశించారు. ప్రవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న మరో ఇద్దరి ఆరోగ్య పరిస్థితి పై ఐవీసీూ ను మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు వారికి మెరుగైన వైద్య సేవలను అందించేందుకు కృషి చేయాలని మంత్రి మంత్రి దామోదర్ రాజనర్సింహ కోరారు.

# అచ్చంపేట మున్సిపాలిటీలో పర్యటించిన జిల్లా కలెక్టర్ హేమంతా కేశవ్ పాటిల్

**ఆసుపత్రి, వ్యవసాయ మార్కెట్ లో సౌకర్యాలు కల్పించాలని అధికారులకు ఆదేశాలు**



ప్రజాదివాస్

నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లో జిల్లా కలెక్టర్ హేమంతా కేశవ్ పాటిల్ పర్యటించారు. ఇందులో భాగంగా అచ్చంపేట వ్యవసాయ మార్కెట్లో మెప్మ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో తనిఖీలు చేసి ఆసుపత్రి వార్డులను సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలో వైద్యులు నిరంతరం అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రి మరియు వ్యవసాయ మార్కెట్లో కావలసినటువంటి అన్ని సౌకర్యాలను కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విధి నిర్వహణలో ఎలాంటి జాప్యం చూపించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు అచ్చంపేట మున్సిపల్ కమిషనర్ మురళి, ఎమ్మార్వో సైదులు, తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మెడికవర్ వైద్యుల ఘనత.

**- 75 ఏళ్ల వృద్ధుడికి విజయవంతంగా మోకాళ్ళ మార్పిడి.**

**- మంచానికే పరిమితమైన ఇక నడవలేననుకున్నా 75 ఏళ్ల వృద్ధుడికి రెండు మోకాళ్ల మార్పిడి శస్త్రచికిత్సతో 75 ఏళ్ల వృద్ధుడిని మళ్లీ నడిపించిన మెడికవర్ వైద్యులు**

ప్రజాదివాస్

వయసు పెరిగిందంటే నడవడం కష్టమే, నొప్పితో జీవించాల్సిందే అనే అపోహలను చెరిపేస్తూ, 75 ఏళ్ల వృద్ధుడికి రెండు మోకాళ్ల మార్పిడి శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించిన మెడికవర్ హాస్పిటల్స్, చందానగర్ వైద్యులు ఆయనకు మళ్లీ స్వతంత్రంగా నడిచే ఆనందాన్ని అందించారు. హైదరాబాద్‌కు చెందిన శ్రీ రాఘవేంద్ర గత కొన్ని సంవత్సరాలుగా రెండు మోకాళ్లలో తీవ్రమైన ఆస్టియోఆర్థరైటిస్‌తో బాధపడుతున్నారు. పరిస్థితి క్రమంగా విషమించడంతో నడవడం, మెట్లు ఎక్కడం, కుర్చీ నుంచి లేవడం వంటి సాధారణ పనులు కూడా తీవ్ర నొప్పితో కూడినవిగా మారాయి. వయసు అధికంగా ఉండటం, థైరాయిడ్ సమస్యతో పాటు గతంలో స్ట్రోక్ రావడం వల్ల శస్త్రచికిత్స చేయించుకోవడానికి ఆయన వెనుకంజ వేశారు. అయితే సమగ్ర వైద్య పరీక్షలు, ఆరోగ్య పరిస్థితుల సమన్వయంతో మెడికవర్ హాస్పిటల్స్ చందానగర్ ఆర్థోపెడిక్ సర్జన్ డా. శశివర్ధన్ నేతృత్వంలోని బృందం రెండు మోకాళ్ల మార్పిడి శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించింది. శస్త్రచికిత్స అనంతరం మొదటి రోజే రాఘవేంద్రను నిలబెట్టి పూర్తి బరువుతో నడిపించారు. ప్రత్యేక ఫిజియోథెరపీ, పునరావాస చికిత్సతో ఆయన కోలుకునే ప్రక్రియ వేగంగా సాగింది. కేవలం నెలరోజుల్లోనే ఎలాంటి సహాయక పరికరం లేకుండా స్వయంగా నడిచే స్థితికి చేరుకుని తన రోజువారీ కార్యకలాపాలను స్వతంత్రంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా తనకు అందిన కొత్త జీవితానికి కృతజ్ఞతగా, కోలుకునే సమయంలో ఉపయోగించిన వాకర్‌ను మరొక రోగికి ఉపయోగపడాలనే ఉద్దేశంతో ఆసుపత్రికి విరాళంగా అందించడం అందరినీ భావోద్వేగానికి గురి చేసింది. ఈ సందర్భంగా డా. శశివర్ధన్ మాట్లాడుతూ, "వయసు ఎక్కువైందనే కారణంతో చాలా మంది మోకాళ్ల నొప్పిని భరిస్తూ జీవిస్తున్నారు. ఆధునిక జాయింట్ రీప్లేస్‌మెంట్ టెక్నాలజీ, మెరుగైన



నొప్పి నియంత్రణ విధానాలు, త్వరితగతిన నడక ప్రారంభించే ప్రోటోకాల్స్, వ్యక్తిగత పునరావాస చికిత్సల వల్ల వృద్ధాప్యంలో కూడా అద్భుత ఫలితాలు సాధ్యమవుతున్నాయి. తీవ్రమైన మోకాళ్ల నొప్పిని వయసు సహజ లక్షణంగా భావించకుండా సరైన సమయంలో ఆర్థోపెడిక్ నిపుణులను సంప్రదించడం ఎంతో ముఖ్యం" అని తెలిపారు. 75 ఏళ్ల వయసులో మళ్లీ స్వేచ్ఛగా నడుస్తూ సాధారణ జీవితాన్ని ఆస్వాదిస్తున్న రాఘవేంద్ర కథ, వయసు కేవలం ఒక సంఖ్య మాత్రమేనని, సరైన వైద్యం ద్వారా నొప్పిలేని జీవితం తిరిగి పొందవచ్చని నిరూపిస్తోంది. ఈ కార్యక్రమంలో సెంటర్ హెడ్ మల్లేశ్ పాల్గొన్నారు

# తోప్య నాయక్ తండాలో ఘనంగా ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

ప్రజాదివాస్

ఝరాసంగం మండలంలోని తోప్య నాయక్ తండా గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మించిన నూతన గృహాల గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా లబ్ధిదారులు తమ కొత్త ఇంటిలో కుటుంబ సభ్యులతో కలిసి సాంప్రదాయ పద్ధతిలో గృహప్రవేశ వేడుకలను జరుపుకున్నారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనగా, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నోడల్ అధికారి లలిత కుమారి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హన్మంత్ రావు పాటిల్, ఎంపీడీఓ మంజుల, గ్రామ సర్పంచ్ సుభాష్ హాజరై గృహ యజమానులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేసే దిశగా ఇందిరమ్మ ఇళ్ల



పథకం ఎంతో ఉపయోగకరంగా ఉందని పేర్కొన్నారు. ప్రతి అర్హ కుటుంబం ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం నూతన గృహాలను సందర్శించిన అతిథులు ఇంటి నిర్మాణ పనులను పరిశీలించి లబ్ధిదారులతో ముచ్చటించారు. సొంత ఇంటిని పొందిన కుటుంబాల ఆనందం చూసి సంతోషం వ్యక్తం చేశారు. గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రజల సహకారం ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కొల్లూరు గ్రామ అధ్యక్షులు డప్పూర్ సంగమేష్, సీనియర్ నాయకులు సంగ్రామ్ పాటిల్, వేణుగోపాల్ రెడ్డి, కొల్లూరు సర్పంచ్ చింతల్‌గట్టు శివరాజ్, వనంపల్లి సర్పంచ్ తనయుడు నవీన్ పటేల్, బొప్పన్‌పల్లి సర్పంచ్ అమృత్, ఏపీఓ రాజకుమార్, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, మహిళలు, యువకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా ముగియగా, నూతన గృహాల్లో సుఖసంతోషాలతో జీవించాలని అతిథులు లబ్ధిదారులకు ఆకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వం అందిస్తున్న గృహ పథకాలు పేద ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని పలువురు అభిప్రాయపడ్డారు.

# అక్కమ్మ వీధి నాటకానికి అపూర్వస్పందన

**- విధి నాటకానికి చూసేందుకు బారులు తీరిన ప్రజలు**

**-అంగరంగ వైభవంగా సాగిన అక్కమ్మ విధి నాటకం**

ప్రజాదివాస్



పుల్కల్ మండల కేంద్రంలో గత ఆరు రోజులుగా ఆడుతున్న అక్కమ్మ విధి నాటకానికి అపూర్వ స్పందన లభించింది ఇట్టి నాటకాన్ని చూసేందుకు గ్రామస్తులు తాండోప తాండాలుగా తరలివచ్చారు దీంతో పుల్కల్ మండల కేంద్రంలో ఎక్కడ లేని విధంగా అక్కమ్మ ఆట తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామస్తులు భారీ ఎత్తున తరలివచ్చి అట్టి వీధి నాటకాన్ని చూసేందుకు ఇతర ప్రాంతాల ప్రజలు భారీ ఎత్తున తరలి రావడంతో ఉల్కల్ మండల కేంద్రంలో జరిగిన అక్కమ్మ విధి



నాటకాన్ని చూసేందుకు వచ్చిన ప్రజలు తీవ్ర హర్ష బావ వ్యక్తం చేశారు ఇలాంటి విధినాటకాలు పుల్కల్ మండల లో ఎక్కడ లేని విధంగా కేవలం పుల్కల్ మండల కేంద్రంలో నిర్వహించడం ఎంతో గర్వకారణం అని పలు గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు అంతేకాకుండా ఇలాంటి విధి నాటకాలు మరెన్నో జరుపుకొని తమ ఊరికి మంచి పేరు తేవాలని పలు గ్రామాల ప్రజలు కోరారు ఇట్టి ఆటలో వేషాదారులు వినుత్వ రీతిలో నృత్యం చేస్తూ ప్రజలను ఆకట్టుకున్నారు అంతేకాకుండా అక్కమ్మ జీవిత చరిత్ర గురించి వారు ప్రజలకు వివరంగా వేషాధారణపట్ల వివరించారు దీనికి ప్రాతిర్థం వహించిన పంతులు ఈ సోజీపేటశేఖర్ ప్రత్యేక చొరవ తీసుకొని గత 15 రోజుల నుండి ఉపవాస దీక్షలు ఉండి ప్రతి ఒక్క వేషదారునికి తగిన రీతిలో పాఠాలు భజనలు నేర్పుతూ తమ వంతు శాశక్తుల పనిచేశారు ఇలాంటి ఆటలు మరెన్నో ఆడాలని గ్రామ ప్రజలు అన్నారు అంతేకాకుండా ఇకముందు పెద్ద పెద్ద బాగోతాలను నేర్పించి ప్రజలకు అర్థమయ్యే విధంగా చూపించాలని గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు ముఖ్యంగా ఎల్లమ్మ ఆట గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు ఎల్లమ్మ జీవిత చరిత్ర గురించి ఇప్పటివరకు ఎందుకు అట్టి ఆటను ఆడుతలేరని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు ఇప్పటికైనా దయచేసి అది త్వరలో ఎల్లమ్మ ఆటను ప్రజలకు అర్థమయ్యే విధంగా పలు వేషధారణలతో ప్రజలకు అర్థమయ్యే విధంగా ఆడి చూపించాలని గ్రామస్తులు కోరుతున్నారు